ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 02-09-2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సెమీ కండక్టర్ తయారీకి మన దేశం పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నదని , తద్వారా ఈ రంగంలో దేశం స్వయం సమృద్ధి, అంతర్జాతీయ పోటీ దారుగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు.

2. ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ సుస్థిరమైందని, శీఘ్రగతిన పురోగ మిస్తున్నదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.

3. రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు వీలుగా కపస్ కిసాన్ యాప్ ను కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈరోజు ఆవిష్కరించారు.

4. సుస్థిర లక్ష్యాలు సాధించడంలో జి 20 దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో నిలిచిందని కేంద్ర వాణిజ్యం, పరిశ్రమ శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు.

**PM-SEMICON INDIA**

సెమీ కండక్టర్ తయారీకి మన దేశం పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నదని, తద్వారా ఈ రంగంలో మన దేశం స్వయం సమృద్ధి, అంతర్జాతీయ పోటీ దారుగా నిలుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఏర్పాటైన సెమికాన్ ఇండియా 2025 ను ప్రారంభించి ప్రసంగించారు. అంతర్జాతీయ స్థాయిలో సెమీ కండక్టర్ మార్కెట్ 600 బిలియన్

డాలర్లకు చేరిందని , రానున్న కాలంలో ఒక ట్రిలియన్ డాలర్ స్థాయికి చేరుకుంటుందని వివరించారు. ప్రపంచ సెమి కండక్టర్ మార్కెట్లో మన దేశం గణనీయమైన స్థానం సంపాదించుకుంటుందని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. డిజైనింగ్, మ్యానుఫ్యాక్చరింగ్, ప్యాకేజింగ్, అత్యున్నత అత్యాధునిక సాంకేతిక పరికరాలను స్థానికంగానే తయారు చేయడం కోసం సమగ్రమైన వాతావరణం ఏర్పాటు చేస్తున్నామని నరేంద్ర మోడీ వివరించారు. చిప్ లను దేశీయంగా తయారు చేయడం ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగానికి సాధికారత కల్పించే దిశగా కృషి చేస్తున్నట్టు ప్రధానమంత్రి తెలిపారు.

**బైట్**

ప్రపంచం మన దేశాన్ని విశ్వసిస్తున్నదని , భవిష్యత్తులో మనతో కలిసి సెమి కండక్టర్ భవితవ్యాన్ని నిర్మించేందుకు సిద్ధపడుతున్నదని ప్రధానమంత్రి తెలిపారు. జిడిపి వృద్ధిరేటును ప్రస్తావిస్తూ ఈ సంవత్సరం మొదటి త్రైమాసికంలో మరోసారి అన్ని అంచనాలను మించి ఎక్కువగా నమోదైందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు అనేక సవాళ్లను , సమస్యలను ఎదుర్కొంటున్నా మన దేశం మాత్రం 7.8 వృద్ధిరేటు సాధించిందని నరేంద్రమోడీ తెలిపారు. మూడు రోజుల పాటు సాగే ఈ సదస్సులో ప్రధానంగా సెమీ కండక్టర్ రంగం అభివృద్ధి చెందే అంశాలపై చర్చలు సాగిస్తారు.

NSD

## TN-PRESIDENT VISIT

ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థ సుస్థిరమైందని, శీఘ్రగతిన పురోగ మిస్తున్నదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. చెన్నైలో ఈరోజు సిటి యూనియన్ బ్యాంక్ 120 సంవత్సరాల ఉత్సవంలో ప్రసంగిస్తూ... ప్రభుత్వం అమలు పరుస్తున్న అనేక పథకాల ద్వారా పౌరులందరికి ఆర్థిక సాధికారత సమకూరిందని వివరించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం ముఖ్య పాత్ర నిర్వహిస్తున్నదని, గ్రామీణ, నగర ప్రాంతాల మధ్య అంతరాన్ని తొలగించే విధంగా ప్రజలే కేంద్రంగా పథకాలు పథకాలు అమలు పరుస్తున్నందుకు రాష్ట్రపతి ఆర్థిక మంత్రిని

అభినందించారు. గతంలో ఉన్నట్లుగా బ్యాంకుల వద్ద పెద్ద, పెద్ద క్యూలైన్లు ఈనాడు లేవని, మొబైల్ లో ఒక్క క్లిక్ తో బ్యాంకింగ్ సేవలు అందుతున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో వాస్తవ వృద్ధి రేటు 7.8 శాతం నమోదైందని తెలిపారు.

NSD

## GIRIRAJ - KAPAS KISAN APP

రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు వీలుగా కపస్ కిసాన్ యాప్ ను కేంద్ర జౌళీ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఈరోజు ఆవిష్కరించారు. రైతులు ఈ యాప్ ద్వారా సొంతగా నమోదు చేసుకోవడానికి, పత్తి విక్రయానికి సంబంధించిన స్లాట్ బుక్ చేసుకోవడానికి, తమకు రావలసిన మొత్తం ఏ దశలో ఉందో తెలుసుకోవడానికి అవకాశం కల్పించారు. తాము పండించిన పత్తిని రైతులు నేరుగా సులభంగా విక్రయించుకునే ఈ అవకాశం అత్యంత పారదర్శమని కేంద్ర మంత్రి చెప్పారు. ఇది అనేక భారతీయ భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు.

NSD

**<u>AMIT SHAH:</u>**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈనెల 6వ తేదిన జరిగే గణేష్ నిమజ్జనోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రధాన ఊరేగింపు బాలాపూర్ నుంచి హుస్సేన్ సాగర్ వరకు సాగుతుంది. చార్మినార్ దగ్గర ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మొజంజాహి మార్కెట్ లో భక్తులను ఉద్దేశించి అమిత్ షా ప్రసంగిస్తారు. ఖైరతాబాద్ మహా గణపతికి సైతం పూజలు చేస్తారని విశ్వ హిందు పరిషద్ తెలంగాణ శాఖ అధికార ప్రతినిధి బాలస్వామి తెలిపారు.

PN

## GOYAL - SUSTAINABLE GOAL

సుస్థిర లక్ష్యాలు సాధించడంలో జి 20 దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో ఉందని వాణిజ్యం , పరిశ్రమ శాఖ మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. ఈరోజు కొత్త ఢిల్లీలో జరిగిన సీఐఐ 20వ గ్లోబల్ సస్టైనబిలిటీ సమీట్లో ఆయన ప్రసంగిస్తూ COP 21 విజయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్ణాయక పాత్ర పోషించారని తెలిపారు. 2014 నుంచి పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ఐదురెట్లు పెంచామని , ఒక దేశం ఒక గ్రిడ్ లక్ష్యంతో జాతీయ స్థాయి గ్రిడ్ అనుసంధానాన్ని పూర్తి చేయడంలోనూ మన దేశం విజయం సాధించిందని పీయూష్ గోయల్ చెప్పారు. విద్యుత్ రంగంలో విజయాలను గురించి చెప్తూ 2030 నాటికి భారతదేశం 500 గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అధిగమిస్తుందని పీయూష్ గోయల్ వివరించారు.

**బైట్ ... గోయల్**

NSD

**PM-JEEVIKA NIDHI**

బీహార్ రాజ్య జీవిక నిధి సాఖ్ సహకారి సంఘాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. సంస్థలోని సభ్యులకు తక్కువ వడ్డీతో రుణాలు అందజేసేందుకు ఈ సంస్థ కృషి చేస్తుంది. జీవికలో నమోదైన అన్ని క్లస్టర్ స్థాయి సమాఖ్యలకు ఇందులో సభ్యత్వం ఉంటుంది. సంస్థ కార్యకలాపాలు నిర్వహించేందుకు బీహార్ ప్రభుత్వంతో పాటుగా కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేస్తుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ 105 కోట్ల రూపాయలను సంస్థ బ్యాంకు ఖాతాలోకి బదిలీ చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా రాష్ట్రానికి చెందిన గ్రామీణ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సులభంగా నిధులు పొంది తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోగలరని అన్నారు.

**బైట్**

మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని లక్పతి దీదీ , డ్రోన్ దీదీ, బ్యాంకు సఖి వంటి పథకాల ద్వారా ఇందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

NSD

**AFGHAN QUAKE**

అఫ్గానిస్థాన్ తూర్పు ప్రాంతాన్ని కుదిపివేసిన శక్తివంతమైన భూకంపం లో మరణించిన వారి సంఖ్య 1,124 పెరిగింది. మరో 3,251 మంది గాయపడ్డారు. ముఖ్యంగా కునార్ ప్రావిన్స్ లో 8 వేలకు పైగా ఇళ్ళు ఘోరంగా దెబ్బతిన్నాయి. శిథిలాల్లో చిక్కుకున్న వారిని గుర్తించి వెలికి తీసుకురావడానికి సహాయ, రక్షణ బృందాలు కృషి చేస్తున్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

NSD

**RAJADURAI :: MADHVI DP-I 02-09-2025**

**TN-PRESIDENT VISIT**

President Droupadi Murmu has said that the Indian economy is consistent and a fastest growing economy in the World. In her address at the 120 years celebration of the City Union Bank at Chennai today, the President asserted that every citizen of India is financially empowered through various schemes of the Government. She said that the banking sector is playing a pivotal role in the economic growth of the Country and congratulated the Finance Minister for bringing citizen centric schemes to bridge the rural - urban divide. The President said that the banking services are available by the click of a button in the mobile and the scenario of people standing in long queues in banks have been avoided completely. Noting that the 56 Crore Jan Dhan accounts have been created through banks, she congratulated the Banks for helping the underprivileged in both rural, semi urban and urban areas to reap the benefits of the Government schemes through Direct Benefit Transfer and avoid the intermediaries. Listing out schemes like farmers subsidy, loans for MSMEs, mobile banking, micro loans and also availing insurance products, the President said that the people also need to be aware of the dangers in digital banking.

Union Finance Minister Nirmala Sitaraman has said that the real GDP is 7.8 percent in the first quarter of this financial year and asserted that under the leadership of Prime Minister Narendra Modi, the economy of the Country remains vibrant. In her address, she informed that for the first time in 18 years , India's long term sovereign credit score has been graded by the renowned S&P grading agency. The finance Minister informed that the

private banks play a major role in nation building. She asserted that the inflation has reached an eight year low to 1.5 percent in July this year and the fiscal deficit has reduced from 9.2 to 4.4. She said that the EPFO had registered 22 lakh new members and 67 percent of Jan Dhan Accounts were from the rural and semi urban areas and 56 percent were women.

**JOY/ CHENNAI / MAIL/ 1339 HRS**

**GAURAV EP-I 02-09-2025**

**EVE PM - SEMICON INDIA**

Prime Minister Narendra Modi has said that India is creating a robust semiconductor ecosystem which will make the nation self-reliant and globally competitive. Addresssing the gathering after inaugurating the Semicon India - 2025 in New Delhi today, Mr Modi highlighted that the global semiconductor market has already reached six hundred billion dollar, and in the coming years, it is expected to surpass one trillion dollar. He expressed confidence that India will hold a significant share in this global semiconductor market. Prime Minister stated that India is building a comprehensive ecosystem which encompasses designing, manufacturing, packaging, and high-tech devices, all within the country. He said that India's focus is to empower emerging technologies through chips manufactured domestically.

(**Byte - Narendra Modi)**

Prime Minister Modi said, the World trusts India, believes in India and the World is ready to build the Semiconductor future with India. He welcomed all distinguished guests attending Semicon India and affirmed that they are important partners in India's journey towards a developed and self-reliant nation. Noting the presence of semiconductor sector experts from across the globe, with representation from over 40 to 50 countries, Mr Modi emphasized that India's innovation and youth power are also visibly present at the event.

(**Byte - Narendra Modi)**

Pointing to the GDP figures for the first quarter of this year, the Prime Minister Modi said that once again, India has outperformed every expectation, every estimate, and every forecast. He noted that while economies around the world are facing concerns and challenges driven by economic self-interest, India has achieved a growth rate of 7.8 percent. Mr Modi remarked that India's rapid growth is infusing new energy across industries and among every citizen.

The three-day Conference began today will focus on advancing a

robust, resilient, and sustainable semiconductor ecosystem in the country. It will feature sessions on the progress of the Semicon India Programme, smart manufacturing, innovations in Research and Development and artificial intelligence, investment opportunities, state-level policy implementation, among others. Prime Minister will also participate in CEOs roundtable tomorrow.

**<><>DIPENDRA/RAHISUDDIEN/1550 HRS**

**RAJADURAI DP-I 02.09.2025**

**PM-JEEVIKA NIDHI- EARLY**

Prime Minister Narendra Modi today virtually launched Bihar Rajya Jeevika Nidhi Saakh Sahkari Sangh Limited. Jeevika Nidhi aims to provide easy access to funds at affordable interest rates to community members associated with Jeevika. All registered cluster-level federations of Jeevika will become the members of the Society. For the operation of this institution, the Government of Bihar as well as the Central government will contribute funds. The Prime Minister also transfered 105 crore rupees into the institution’s bank account. Speaking on the occasion, He said that through this scheme, the rural women entrepreneurs of the state will now get money more easily. Mr Modi said that this financial help will them to grow their businesses. The Prime Minister said that India's development is in the empowerment of its women, and to empower women, it is essential that all kinds of difficulties are removed from their lives.

**BYTE- NARENDRA MODI**

Mr Modi has also highlighted that governemnt is committed in increasing the income of women, through schemes like Lakhpati Didi, Drone Didi and Bank Sakhi. He also slammed opposition parties for using inappropriate words regarding his mother.

**Byte- NARENDRA MODI**

**<><>AMAN/1328HRS**

**GAURAV DP-II 02.09.2025**

**REV. AFGHAN QUAKE**

The death toll from the powerful earthquake that struck eastern Afghanistan has climbed to 1,124, with 3,251 others injured, reports said today. Over 8,000 residential houses, primarily in Kunar province, have been completely or partially destroyed due to the devastating earthquake, officials said. Relief and rescue teams are working to pull out people trapped under the rubble,

and the figures for fatalities and injuries have not yet been finalised. The earthquake of magnitude 6 struck the eastern part of Afghanistan on Sunday with the epicentre located 27 km northeast of Jalalabad, the capital of Nangarhar province, at a depth of eight km.

**BISHAL/IANS/1523 HRS**

**GAURAV EP-I 02-09-2025**

**GOYAL - SUSTAINABLE GOAL**

Commerce and Industry Minister, Piyush Goyal has said that India is one of the best among G20 nations in meeting its sustainability commitments. Addressing the CII's 20th Global Sustainability Summit in New Delhi today, Mr Goyal said that Prime Minister Narendra Modi had played a decisive role in making COP21 a success. The Minister emphasised that India continues to remain firmly committed to its sustainability goals, upscaling renewable energy targets five-fold since 2014 and successfully creating a national interconnected grid under the principle of One Nation, One Grid. Highlighting achievements in the power sector, Mr Goyal noted that India is achieving renewable energy goals well ahead of schedule, with 50 per cent renewable energy capacity already installed. He highlighted that India aims to reach 500 GigaWatt by 2030.

**<><>ARZOO/ADITYA/DIPENDRA/1645 HRS**

**GAURAV EP-I 02-09-2025**

**GIRIRAJ - KAPAS KISAN APP**

Union Minister of Textiles Giriraj Singh today launched Kapas Kisan app to facilitate seamless procurement of cotton from farmers under the Minimum Support Price scheme. The App will empower farmers with self-registration, slot booking and payment tracking to bring greater transparency and speed to the cotton procurement process. The Minister said that this farmer-first mobile app marks a major step in enhancing ease in selling of cotton by the cotton growers. He further highlighted that this app has user-friendly interface with support for multiple Indian languages. Mr Singh also mentioned that the app will helps in protecting cotton farmers against any distress sales through assured MSP procurement, reduces manual paperwork and saves time at procurement centres.

**<><>ARZOO/DIPENDRA/1803 HRS**

**AMIT SHAH:**

Union Home Minister Amit Shah will be chief guest for centralized immersion of Ganesh idols starting from Balapur to Tank Bund on September 6. He will address the devotees at MJ Market before offering prayers at Sri Bhagya Lakshmi temple abutting Charminar. He is also expected to offer prayers at towering Khairatabad ganesh idol, VHP Telangana unit spokesperson P Balaswamy said the organisation received confirmation from the office of the Union Ministry of Home Affairs on the Amit Shah's visit to Hyderabad.

PN